ప్రచురణార్థం.                    తేది: 14.11.2021

కామారెడ్డి ప్రాజెక్ట్ పరిధి లోని కమ్మర్ గల్లి అంగన్వాడీ కేంద్రంలో పిల్లల సమక్షంలో ఆదివారం బాలల దినోత్సవ వేడుకలను జిల్లా మహిళ, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమాధికారి సరస్వతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలతో పాటలు పాడించారు. కేక్ కట్ చేశారు. చాచా నెహ్రూ జయంతి వేడుకలు, బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు పి.సుజాత, సురేఖ రాణి, మంజుల, సుచిత్ర, హారతి, ఎస్.ఆర్. సుజాత, అంగన్వాడీ ఆయాలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

------------------ జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం కామారెడ్డి చే జారీ చేయనైనది.